TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ


తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 104 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.08.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## విట్టల రుక్మిణి ఆలయాన్ని దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ లో గల విట్టల రుక్మిణీ ఆలయంలో కార్తీక మాసం ను పురస్కరించుకుని నిర్వహించిన కాకడ హారతి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరంఆలయకమిటీఆధ్వర్యంలోపెద్దఎత్తునఅన్నదానకార్యక్రమాన్ని నిర్వహించగాభక్తులు పెద్దసంఖ్యలోతరలివచ్చిస్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

## కేటీఆర్..కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరూ హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోడీ, మాజీ సీఎం కేసీఆర్ వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదనీ, వారి వల్ల రాష్ట్రానికి ఒక్క పైసా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పాలనతో తమ కాంగ్రెస్ పరిపాలనను సరిపోల్చి చూసుకుని ఓటేయాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజహరుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి సీఎం రేవంత్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలది ఫెవికాల్ బంధమంటూ ఎద్దేవా చేశారు.

కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చించి, సీబీఐ విచారణకు తమ ప్రభుత్వం ఆదేశించినా, కేంద్రం ఎందుకు ముందుకు కదలటం లేదని సూటిగా ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. కేటీఆర్‌కు పూర్తిగా లొంగిపోయారంటూ విమర్శించారు. గుజరాత్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్‌లో నదుల ప్రక్షాళన, సుందరీకరణను బీజేపీ చేపట్టిందనీ, అదే పార్టీ నేతలు రాష్ట్రంలో మాత్రం మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ, ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని సీఎం తెలిపారు. ఆ తర్వాత పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్ని రంగాలూ నాశనమయ్యాయని చెప్పారు. ఔటర్ రింగు రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైల్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవి కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణను కేసీఆర్ చేతిలో పెడితే, పదేండ్లలో రూ.8 లక్షల కోట్ల అప్పులను మిగిల్చి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు యూపీఏ హయాంలో రాష్ట్రానికి కేటాయించిన ఐటీఐఆర్‌ను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. వరదలొచ్చి హైదరాబాద్ మొత్తం మునిగిపోతే కేంద్రం మనకు ఒక్క పైసా ఇవ్వలేదని వాపోయారు.

ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా?

హైదరాబాద్ మెట్రో రైల్ నష్టాలకు, ఆ ప్రాజెక్టు నుంచి ఎల్‌అండ్‌టీ తప్పుకోవటానికి బీఆర్ఎస్ సర్కారు లోప భూయిష్టమైన విధానాలే కారణమని సీఎం తూర్పారబట్టారు. తమ హయాంలో కాళేశ్వరం, నూతన సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతి భవన్‌ను నిర్మించామంటూ బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెపుకుంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరాకు అదనంగా నీరివ్వలేదనీ, నూతన సచివాలయం వల్ల ఒక్కరికి కూడా ఉద్యోగం రాలేదని చెప్పారు. ప్రతిపక్షాలపై నిఘా కోసమే కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్మించారని, బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు, తలుపులతో నిర్మితమైన ప్రగతి భవన్‌లోకి సామాన్యులెవర్నీ రానివ్వలేదని విమర్శించారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలనే అత్యాశతో వాస్తు సరిగా లేదనే కారణంతో ఎన్నో ఏండ్లు పటిష్టంగా ఉండే పాత సచివాలయాన్ని కేసీఆర్ కూల్చివేశారని తెలిపారు.

కేటీఆర్ వల్లే హైదరాబాద్‌కు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వచ్చి పడ్డాయని విమర్శించారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతుందనీ, ఈ క్రమంలో 'తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047'ను తమ ప్రభుత్వం రూపొందించిందని వివరించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఆ డాక్యుమెంట్ అమలుకు అందరూ సహకరించాలని కోరారు. 30 ఏండ్ల పాటు పెండింగ్‌లో ఉన్న శామీర్‌పేట, మేడ్చల్ ఎలివేటెడ్ కారిడార్‌కు తమ ప్రభుత్వ హయాంలో అప్రూవల్ తెచ్చామని చెప్పారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు.

ఆ కాలేజీలవి బ్లాక్‌మెయిల్, బెదిరింపులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసేదాకా కళాశాలలను తెరవబోమంటూ చెప్పిన ప్రయివేటు, కార్పొరేట్ ఇంజనీరింగ్, ఇతర వృత్తివిద్యా కాలేజీల యాజమాన్యాలపై సీఎం ఈ సందర్భంగా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారి ట్రాప్‌లో ఎంపీ ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ మాదిగ పడ్డారని విమర్శించారు. ఆయా కాలేజీల యాజమాన్యాలు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయనీ, ఎక్కడపడితే అక్కడ పర్మిషన్లు ఇవ్వాలంటూ కోరుతున్నాయని వివరించారు.ల్యాబ్‌లు, ఫ్యాకల్టీ, భవనాలు, మౌలిక వసతులు తదితరాల గురించి ప్రశ్నిస్తే, విచారణ చేయాలని ఆదేశిస్తే చివరకు ప్రభుత్వాన్ని బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేస్తూ కళాశాలల బంద్ పెట్టాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు తమ ప్రభుత్వం భయపడబోదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫీజు బకాయిలను విడతల వారీగా విడుదల చేస్తామని హామీనిచ్చారు. ఒకవేళ కాదు కూడదూ అంటే.. రాష్ట్రానికి నెలకు వస్తున్న రూ.18 వేల కోట్ల ఆదాయంపై కమిటీ వేసి, ఆ కమిటీలో ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ మాదిగతోపాటు కాలేజీల యాజమాన్యాలను భాగస్వాములను చేస్తామని వ్యాఖ్యానించారు. ఆ డబ్బును ఎలా ఖర్చు పెట్టాలో వారే చెప్పాలంటూ సీఎం చురకలంటించారు.

## బనకచర్ల టెండర్లు రద్దు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ తయారీకి గుంటూరు ఇరిగేషన్ అధికారులు పిలిచిన టెండర్లు రద్దయ్యాయి. ఎవరూ టెండర్లు దాఖలు చేయలకపోవడంతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్లో అవి ఆటోమేటిక్‌గా క్యాన్సిల్ అయినట్టు పోలవరం 'అథారిటీ' సమావేశంలో నిర్ణయించి నట్టు అధికారులు తెలిపారు. గతనెల 31నే టెండర్ల కాలపరిమితి ముగిసిందని వారు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు సంబంధించి మరోసారి సర్వే చేయాలని పోలవరం అథారిటీ సమావేశం నిర్ణయించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. గతంలో నిర్ణయించిన మేరకు సిడబ్ల్యుసి ఆధ్వర్యాన ఈ సర్వేను నిర్వహించాలని అథారిటీ ఛైర్మన్ అతుల్‌జైన్ ఆదేశించారు. ప్రాజెక్టు నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం పట్ల, పునరావాస పనులు జరుగుతున్న తీరుపట్ల అథారిటీ అసంతృప్తిని వ్యక్తం చేసింది. మళ్లించిన నిధులను పోలవరం ప్రాజెక్టు ఖాతాలో జమ చేయాలని, పునరావాస పనులను వేగంగా పూర్తి చేయాలని పేర్కొంది. డయాఫ్రం వాల్ పనులను 2026 మార్చి నాటికి, ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తిచేయాలని నిర్దేశించింది. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామన్న



ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనకు అథారిటీ అంగీకరించలేదు. పోలవరం అథారిటీ కార్యాలయాన్ని రాజమండ్రికి తరలించాలని కూడా సమావేశం లో నిర్ణయించారు. అంతకుముందు కిన్నెర సాని, ముర్రేడు, మణుగూరు భార జలవిద్యుత్ కేంద్రం ముంపునకు గురవుతున్నాయని తెలంగాణా అధికారులు అథారిటీలో ప్రస్తావించారు. తాము 41.15 మీటర్ల పరిధికే ప్రాజెక్టును నిర్మిస్తున్నామని, ముంపు సమస్య రాదని ఆంధ్రప్రదేశ్ అధికారులు తెలిపారు. అయితే, అంతే ఎత్తులో ఉన్న చత్తీస్‌ఘడ్‌కు సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో తమకు కూడా నిర్వహించాలని తెలంగాణ అధికారులు చేసిన విజ్ఞప్తికి అథారిటీ సానుకూలంగా స్పందించింది.

## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిలర్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక బ్లాక్‌మెయిలర్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆర్టీఐని ఉపయోగించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలూ అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలనీ, ఓడించాలనీ, అప్పుడే ఆరు గ్యారంటీలు అమలవుతాయని వివరించారు. కాంగ్రెస్ గెలిస్తే ఆరు గ్యారంటీలు ఎగ్గొట్టడానికి దోహదపడతుందన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ (సోమాజిగూడ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నాలుగు లక్షల మందికే పరిమితం కాదనీ, నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు అని అన్నారు. ఈ అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, పీఆర్సీ అమలు అమలు చేయడం లేదని చెప్పారు. కళ్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామన్నారనీ, ఇప్పుడు ఇవ్వలేమంటున్నారని విమర్శించారు. తాము తొమ్మిదిన్నరేండ్లలో రూ.2.80 లక్షల కోట్లు అప్పు చేశామని అన్నారు. కాంగ్రెస్ రెండేండ్లలోనే రూ.2.08 లక్షల కోట్లు అప్పు చేసిందనీ, ఢిల్లీకి మూటలు మోయడం తప్ప చేసిన అభివృద్ధి ఏముందని అడిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వైఎస్ ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ సమర్థవంతంగా నడిపారనీ, కరోనా సమయంలోనూ ఫీజులను చెల్లించామని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రెండేండ్లు అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి నిధులను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చదువు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదనీ, ఫీజులు కట్టాలంటూ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు. ఈనెల మూడో తేదీ నుంచి కాలేజీలు నిరవధిక బంద్ చేపట్టాయనీ, విద్యార్థులు నష్టపోతున్నారని వివరించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఫీజు బకాయిలను విడుదల చేసి బంద్‌ను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందనీ, అందుకే ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేయ్యకుంటే పథకాలు ఆగిపోతాయంటున్నారనీ, ఆ నిధులు రేవంత్‌రెడ్డి ఇంట్లో నుంచి ఇస్తున్నారా?అని ప్రశ్నించారు. రెండేండ్ల కాంగ్రెస్ అరాచక పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలిస్తే మూడేండ్లు నరకయాతన అనుభవించాల్సి వస్తుందన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో వికాసం, రేవంత్ రెడ్డి రెండేండ్ల పాలనలో అంతా విధ్వంసమేనని విమర్శించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలిచినా హామీలను అమలు చేయబోరని చెప్పారు. కాంగ్రెస్ ఉన్నందుకే ముస్లింలు ఉన్నారంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఆవిర్భవించక ముందే స్వాతంత్ర్యం కోసం ముస్లింలు ఉద్యమించారని గుర్తు చేశారు. ముస్లింలకు ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్ రాజార్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ, పాఠశాల హాజరు పెంపు దిశగా పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మెన్స్ట్రువల్ హైజీన్ అవగాహన, శానిటరీ ప్యాడ్ల పంపిణీ, మహువా లడ్డూల సరఫరా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యౌవన దశలో ఉన్న బాలికలకు మెన్స్ట్రువల్ హైజీన్‌పై సరైన అవగాహన కలిగితే వారు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుని పాఠశాలలకు నిరంతరంగా హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేయడం, హైజీన్ విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినులకు మందులు, పోషకాహారంగా మహువా లడ్డూలు పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిని ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 100 శాతం హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించాలని, జిల్లా కేంద్రంలోని రిమ్స్ వైద్యులు హెల్త్ చెకప్‌లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదనంగా, ప్రతి నెలా విద్యార్థినుల ఆరోగ్య స్థితిపై సమీక్షలు నిర్వహించి, ప్రతి విద్యార్థిని యొక్క హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ చర్యలతో బాలికలలో ఆరోగ్య చైతన్యం పెంపొందడమే కాకుండా విద్యా హాజరు శాతం కూడా గణనీయంగా పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యా, వైద్య శాఖల సమన్వయంతో అమలవుతున్న చర్యలు విద్యార్థినుల ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరుస్తూ, హాజరు శాతం పెంచుతాయన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోనీ ఛాబ్రా, డీఎంహెచ్ఓ డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పాఠశాల హెడ్‌మాస్టర్లు, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా



హాజరైన విద్యార్థిని విద్యార్థులు



హాకీ ఆడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజార్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం "హాకీ ఇండియా శతాబ్ది లోగో"ను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశభక్తి, సమన్వయ భావనను ప్రతిబింబించే ఆట అని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోనూ హాకీ క్రీడలో పలువురు జాతీయస్థా యిలో ప్రతిభ చాటినట్లు గుర్తుచేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అనంతరం జిల్లా హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులను కలెక్టర్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఏ టి డి ఓ నిహారిక, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, అధికారులు,క్రీడా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని చిత్తడి నేలలను గుర్తించి సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు ఆదేశించారు.



సమావేశానికి హాజరైన అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దుల గుర్తింపు అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో 160 చిత్తడి నేల ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో బోథ్, బజార్ హత్నూర్, తాంసీ, తలమడుగు, ఇచ్చోడ మండలాల్లోని చిత్తడి నేలలను గుర్తించి, సర్వేతో పాటు గ్రామసభలు నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. సర్వే, గ్రామసభల షెడ్యూల్‌ను కమిటీ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 25లోగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్, ఆర్డీఓ స్రవంతి, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వందే మాతరం గీతం 150 ఏళ్ల వేడుకల్లో భాగంగా కలెక్టరేట్‌లో సామూహిక గీతాలాపన

### జాతీయ గేయం దేశభక్తికి ప్రతీక: జిల్లా కలెక్టర్ రాజార్షి షా



వందేమాతరం గీతం ఆలపించిన జిలాకలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జాతీయ గేయం "వందే మాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వందే మాతరం" భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మలాంటిదని, స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తిని జ్వాలంతం చేసిన గీతమిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయంలో దేశాభిమానాన్ని మేల్కొలిపిన శక్తి ఈ గీతమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూహికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆలపించారని తెలిపారు. మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కీర్తించారు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి మహా పోచమ్మ అమ్మవారికి దర్శించుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



అడెల్లి పోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,



అడెల్లి పోచమ్మ పున ప్రతిష్టాపన కార్యక్రమాలు పాల్గొన్న మాజీ మంత్రి అల్లొల్ల ఇందాకా రెడ్డి

నిర్మల్ జిల్లా సారంగాపూర్ నవంబర్ 7 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం అడెల్లి మహా పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపనలి కార్యక్రమంలో నిర్మల్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అమ్మవారినీ దర్శించుకున్నారు వీరితో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు , నాయకులు పాల్గొన్నారు కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు , దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఆదిలాబాద్‌లో నేర్చుకోవడానికి, పని చేయడానికి విస్తారమైన అవకాశాలు జిల్లా కలెక్టర్ రాజార్షి షా





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లాలో పని చేయడానికి, నేర్చుకోవడానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందానికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ పకడ్బందీగా జరుగుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో ముఖ హాజరు సిస్టమ్ ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ముక్రా (కే) గ్రామం దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని, అక్కడి ఇన్నోవేటివ్ ఆలోచనలు ఇతర ప్రాంతాలకు ప్రేరణగా మారుతున్నాయని చెప్పారు. జిల్లా పర్యటనలో చేసిన విలేజ్ స్టడీ అధికారులు భవిష్యత్తు ప్రణాళికల్లో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. అంతకుముందు శిక్షణ బృందంలోని పలువురు అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో విలువైన అనుభవం పొందినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన సందర్భంగా అధ్యయనం చేసిన అంశాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి నవంబర్ 07: మెట్పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అర్చన అను మహిళకి అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మెట్రో ఫ్యాషన్ (మెట్ పల్లి) యజమాని, అక్టీవ్ డోనర్, భోగ నరేష్ కు సమాచారం తెలుపగా నరేష్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. నరేష్ ప్రతి 3 నెలలకి ఒకసారి రక్తదానం చేస్తూ ఏ సమయంలో అయిన ఎక్కడ అయిన ఫోన్ చేసిన వెంటనే రక్తం, ప్లేట్లెట్స్ దానం చేస్తూ ఉంటారు. అత్యవసర సమయంలో



రక్తదానం చేసిన భోగ నరేష్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ డా. రవి రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## మైనారిటీ వర్కింగ్ జర్నలిస్టుల నూతనకార్యవర్గ ఎన్నిక.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 07: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జి ఎస్ గార్డెన్ లో మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్లు, ప్రెస్ క్లబ్ ల సహకారంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎం.ఏ.సలీంఫరూఖీ అధ్యక్షులుగా, ఇలియాస్ అహ్మద్ ఖాన్ ముఖ్య సలహాదారుగా, మహమ్మద్ అన్వస్ లీగల్ అడ్వైజర్ గా, మహమ్మద్ చాంద్ పాషా అధ్యక్షులుగా, ఎం.డి.హైమద్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలుపు లాంఛనమే..

కొత్తూరు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు లాంచనమేనని కొత్తూరు మాజీ జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఓటర్లు సునీతమ్మ వైపే ఉన్నారని ఆమె గెలుపు ఇక లాంచనమేనని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో స్వర్గీయ గోపీనాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని అన్నారు. ప్రచారంలో అన్యూహంగా ఉందని మీరు చెప్పినా చెప్పకపోయినా మా ఓటు కారు గుర్తుకేనని ఓటర్లు గంట పదంగా చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సుమారు 50000 భారీ మెజార్టీతో విజయం సాధించడం పక్కా అని ఆమె చెప్పారు.

## వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటాలి

తలకొండపల్లి వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటాల అని గ్రామ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు ఎ. యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టా ఎదుట వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటాల అని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాను చేతభూని మానవహారం నిర్వహించడం జరిగింది.

## వందేమాతరానికి 150 ఏళ్ళు.

### వందేమాతర గేయాన్ని ఆలపించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నవంబర్ 7 అమృత్ తెలంగాణ వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు వందేమాతర గేయాన్ని ఆలపించారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు జమాల్, పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, జప ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాతర్ల గణేష్, సుంకరి రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్ గౌడ్ , తో పాటు తదితరులు పాల్గొన్నారు.



: వందేమాతర గేయాన్ని ఆలపించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

## పాత పెన్షన్ సాధించే వరకు పోరాటం

సి.పి. యస్.ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న కృష్ణారావు,ఉపాధ్యాయులు.


నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని కుస్లి ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతూ కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు స్పష్టం చేశారు. నర్సాపూర్ జి మండలంలోని కుస్లి పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సట్ల భూమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులంతా సిపిఎస్ రద్దు పై పోరాడాలని పాత పెన్షన్ సాధనే ఏకైక లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా తక్షణమే సిపిఎస్ రద్దును చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 14 సంవత్సరాల క్రితం పాత పెన్షన్ ఉద్యమాన్ని తాను నిర్మల్ జిల్లాలో ప్రారంభించానని,అది నేడు దశదిశవ్యాప్తమైందని పేర్కొన్నారు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ సాధించేవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ ,వంశీ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల ఆర్టీసి డిపోలో వందేమాతరం 150 సంవత్సరాల సంబరం.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 07:ఆర్టీసీ డిపో గ్యారేజీలో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశభక్తితో కూడిన కార్యక్రమం జరిగింది. డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గేయం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను గుర్తుచేయడంతో పాటు, దేశభక్తి, ఐక్యత, సమైక్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమం జాతీయ గీతం పట్ల ప్రజల గౌరవాన్ని పెంచుతుందని డిపో మేనేజర్ మనోహర్ అన్నారు.

## మెట్ పల్లిలో పాముల సంచారం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 07:పట్టణంలోని 14వ వార్డు బోయవాడ కాలనీలో రేణుక ప్రకాష్ వాటర్ ప్లాంట్ పక్కన కట్లపాములు సంచరిస్తున్నాయని,చెట్లు పెరిగి పాములకు ఆవాసంగా మారుతున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల హన్మాండ్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఏదైనా జరిగితే బాధ్యులెవరని ప్రశ్నించిన ఆయన,సంఘటన జరిగిన తర్వాత అధికారులు హడావిడి చేస్తారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు మానవత్వంతో ఈ ప్రదేశాన్ని, పట్టణంలోని ఇతర ఖాళీ స్థలాలను శుభ్రం చేయాలని,లేదంటే వార్డు ప్రజలు బయటకు రావడానికి భయపడాల్సి వస్తుందని ఆయన అన్నారు.

## వందేమాతర గీతాన్ని ఆలపించిన ఎస్పీ అశోక్ కుమార్.



వందేమాతరం ఆలపిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ సిబ్బంది

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 07: అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన 'వందేమాతరం' గీతం శుక్రవారం 150 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో సామూహిక వందేమాతరం గానాలాపన కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృత్యువాత



మృత్యువాత పడ్డ పల్లికొండ సిద్ధార్థ ఫైల్ ఫోటో

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 7 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ శివారులోని సదర్ మార్ట్ ప్రాజెక్ట్ వద్ద బుధవారం చేపలు పట్టేందుకు వెళ్లిన నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామానికి చెందిన పల్లికొండ సిద్ధార్థ (18) అనే యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు. తండ్రి గంగన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై అనిల్ కుమార్ ఈ వివరాలను తెలిపారు.

## నవంబర్ 15 న స్పెషల్ లోక్ అదాలత్



నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : లోక్ అదాలత్ ద్వారా చిన్నచిన్న కేసులు, అంతగా తీవ్రం కానీ లా అండ్ ఆర్డర్ కేసులు, క్రిమినల్ కేసులకు త్వరిత న్యాయం ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో కేసుల పరిశీలనకు జిల్లా ఎస్పీ ఆదేశాలు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నవంబర్ 15న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా, కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. స్పెషల్ లోక్ అదాలత్ లో మైనర్ కేసులు, అంతగా తీవ్రం కానీ లా అండ్ ఆర్డర్ కేసులు, క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమపై ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించిన ఎస్పీ ప్రజల చిన్నచిన్న కేసులు, పెండింగ్ వారెంట్లు, లీగల్ సర్వీసులతో సంబంధిత అంశాలు వేగంగా పరిష్కారమవ్వడం ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం అందించడం లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో కేసుల పరిశీలన పూర్తి చేసి, లోక్ అదాలత్‌కు సంబంధించిన వివరాలను సంబంధిత కక్షిదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

## పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తిరుమల క్లాసిక్ గార్డెన్స్ లో జరిగిన మాజీ మంత్రి జోగురామన్న తమ్ముడు జోగు వెంకన్న– దేవిక కుమార్తె ప్రణయ – అభినయ్ ల వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను దీవించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి .

## ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అడెల్లి పోచమ్మ దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు,ఆలయకమిటీ చైర్మన్ భోజా గౌడ్,ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం..

నర్సాపూర్ జి ఎంప్లాయిస్ రిక్రియేషన్ సభ్యులు 28500 రూపాయలు అందజేత .......

మానవతా వాదులు మేమున్నామంటూ ఆ పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.....

చిన్నారి త్వరగా కోలుకోవాలనీ మండల ప్రజలు ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నారు ...



చిన్నారి చికిత్సకు తమ వంతు సాయాన్ని అందిస్తున్న ఉద్యోగస్తులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) నవంబర్ 6 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రానికి చెందిన దివ్యశ్రీ –ధర్మరాజు దంపతుల కూతురు శాన్విత (4) ఇటీవల కేజీబీవీ పాఠశాలలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు వేడివేడి పప్పు పాత్రలో పడి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదులోని రెయిన్ బో హాస్పిటల్ కు తరలించారు. చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. నర్సాపూర్ జి ఎంప్లాయిస్ రిక్రియేషన్ సభ్యులు తమ వంతు సాయంగా రూ.28.500 రూపాయలను చిన్నారి కుటుంబానికి వైద్య ఖర్చుల కొరకు గురువారం రోజు చెక్కు ను అందజేయడంతో పాటు చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకర్షించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి..

11th జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి...





విద్యార్థులతో మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా సోన్ నవంబర్ 7 అమృత్ తెలంగాణ సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించిన 11th జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 లో రామ్బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అనంతరం హ్యాండ్ బాల్ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంతి, మండల సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్, జమాల్, ఉదయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అడెల్లి మహా పోచమ్మ పునః ప్రతిష్టాపన వేడుక.

పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్.



పట్టు వస్త్రాలతో



అడెల్లి పోచమ్మ పున ప్రతిష్టాపన కార్యక్రమంలో పూజలు నిర్వహిస్తున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దంపతులు

నిర్మల్ జిల్లా నవంబర్ 7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో ప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ ఆలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ లు పాల్గొన్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు . ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభం తో ఎమ్మెల్యే లకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డన చేస్తున్న పుణ్య దంపతులు

## నేడు విద్యుత్ లో అంతరాయం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 7 అమృత్ తెలంగాణ నేడు రెండవ శనివారం నెలవారి మరమ్మతుల కొరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అనగా 33/11 %ఖఎ ూా% గుండంపల్లి ఎక్స్ రోడ్ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నింటికీ నర్సాపూర్ జి మండలంలోని (రాంపూర్ చెర్లపల్లి నసీరాబాద్ తెంబూర్ని దర్యాపూర్) విద్యుత్ సరఫరా ఉండదు

కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు ఈ విషయాన్ని గమనించి మాకు మా సంస్థకు సహకరించగలరని విద్యుత్ అధికారి ఓ ప్రకటన లో తెలిపారు.


# జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన 117 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ) బాధితులకు తిరిగి అందజేత.

మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి.
జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత.
మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్టడం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు.
నెల రోజుల వ్యవధిలో 117 మొబైల్ ఫోన్లు తిరిగి సంపాదించిన బృందం.
మొబైల్ దుకాణాలు, మొబైల్ రిపేరింగ్ దుకాణాల లో యజమానుల అనుమతి లేకుండా మొబైల్ ఫోన్ లు కొనరాదు.
సంతోషం వ్యక్తం చేసిన యువత, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మన కు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 117 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 117 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 1150 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి.ఎస్.పి .ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీటి రోడ్డు పనులను ప్రారంభించిన ప్రారంభించిన ఎమ్మెల్యే..



ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని అష్టా గ్రామం నుండి విట్టోలి తండవరకు రూ.3.5 కోట్లతో మంజూరైన బిటి రోడ్డు పనులను శుక్రవారం రాత్రి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. 8 కిలో మీటర్ల బీటీరోడ్డు పనులు జరుగుతే రవాణ ఇబ్బందులు తొలుగుతాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో రోడ్డు మరమ్మత్తులను దశలవారిగా చేయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే మండలంలోని ఎడ్ బిడ్ తాండా, చింత కుంట తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రామరావు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ లు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈఈ సునీల్ కుమార్, నాయకులు రాజేష్ బాబు కిష్టారెడ్డి, లక్ష్మీనారాయణ, నర్సా గౌడ్ ,విజేష్, సతీష్ రెడ్డి , పుప్పాల రాములు,అజయ్ రెడ్డి, గంగాధర్, సాయిరెడ్డి, పాల్గొన్నారు.

# గ్రామాలలో వందేమాతర గీతలాపన



కుభీర్ : మండల కేంద్రమైన కుభీర్ తో పాటు పార్డి(బి ), పల్సి సోనారి తదితర గ్రామాల్లో శుక్రవారం150 సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న వందేమాతరం గీతలపానం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ల ఆధ్వర్యంలో వందేమాతర గీతపాలన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు గ్రామస్తులచే వందేమాతర గీతలాపన సామూహిక గీతలాపన చెప్పట్టడం జరిగింది. అదే విదంగా దేశ భక్తి గీతలను ఆలపించరు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజ ప్రతి నిధులు మండల నాయకులు పంచాయతీ కార్యదర్శి లు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

# ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్స్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

# బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్



డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ - మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా- డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె -ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్టర్న్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లప్పుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ- షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్- పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




# ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com